



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఫిబ్రవరి 22, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## నాడు వైఎస్సార్, జగన్ నీళ్లు తీసుకెళ్తుంటే ఊడిగం చేశారు

**పాలమూరు జిల్లా ప్రాజెక్టులను ఎండబెట్టిన పాపం బీఆర్ఎస్‌దే**

**తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి మండిపాటు**

నాగర్ కర్నూల్ / నారాయణపేట: ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడు పొక్క 4 వేల క్యూసెక్కుల నుంచి 40 వేల క్యూసెక్కులకు పెంచితే ఆయనకు ఊడిగం చేసి.. చెప్పులు మోసి.. కృష్ణా నది జలాలను రాయలసీమకు తరలించడానికి అనుమతించిన సన్నాసి చంద్రశేఖరరావు అని తెలంగాణ సీఎంరేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే హారతి ఇచ్చింది నువ్వు కాదా.. ఆనాడు మంత్రి వర్గంలో నీ మంత్రులు లేరా.. హరీశ్ రావు ఆ మంత్రి వర్గంలో మంత్రి కాదా.. సమాధానం చెప్పాలని నిలదీశారు. ఆయన కుమారుడు జగన్‌సీఎం అయ్యాక, ప్రజల స్వేదంతో నిర్మించిన ఇదే ప్రగతి భవన్ అధికారిక నివాసానికి పిలిపించి పంచభక్ష్య పరమాన్నాలు పెట్టి.. ఆరు గంటలు చర్చించి రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పథకం రచించింది నువ్వు కాదా.. ఇది ద్రోహం కాదా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ నీళ్ల కోసమైతే తెలంగాణ తెచ్చుకున్నామో.. ఏ నీళ్ల కోసం శ్రీకాంతచారి లాంటి యువకులు ఆత్మ బలిదానం చేసుకున్నారో ఆ నీళ్లను రాయలసీమకు తరలించుకుపోతుంటే ఏం చేశావని ప్రశ్నించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్లుగొండ జిల్లాలకు రావాల్సిన నీళ్లను తీసుకెళ్తుంటే ఒక్కరోజైనా నువ్వు అడ్డుకున్నావా అని ధ్వజమెత్తారు. 'అవ్వాల నువ్వు చేసిన పాపం ఇయ్యాల మాకు శాపమైంది. ఇవాళ

(మిగతా 2వ పేజీలో)



# దమ్ముంటేరండి!

**12 ఏళ్ల మోదీ పాలన, పదేళ్ల కేసీఆర్ పాలన.. 12 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చిద్దాం..**

**'ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన'లో బీజేపీ, బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ సవాల్**

**బండి సంజయ్, కిషన్‌రెడ్డి, కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. ఎవరొస్తారో చెప్పండి..మీ బంట్లు, బంట్రోతులు ఎవరిని పంపుతారో తేల్చుకోండి**

**కళ్లలో నిప్పులు, కడుపులో కత్తులతో పంచాయితీ పెడుతున్నారు.. పాలమూరు జిల్లా ప్రాజెక్టులను ఎండబెట్టిన పాపం బీఆర్ఎస్‌దే..**

**ప్రగతిభవన్‌లో 'రాయలసీమ ప్రాజెక్టు పథకం పన్ని ద్రోహం చేశారు..తాము విజయవంతంగా కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టామన్న సీఎం**

**నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాల, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ప్రారంభం**



## ఎల్ఆర్ఎస్ పేరుతో 50కోట్ల దోపిడీకి? కాంగ్రెస్ ప్లాన్ : బండి సంజయ్

## కట్నం డిమాండ్ చేయడం క్రూరత్వం కాదు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: భార్య నుంచి భర్త కట్నం డిమాండ్ చేయడాన్ని క్రూరత్వంగా పరిగణించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. భర్త, అత్తమామల నుంచి వివాహిత మహిళలకు రక్షణ కల్పించేందుకు 1983లో ప్రవేశపెట్టిన ఐపీసీ సెక్షన్ 498ఏ ప్రకారం.. కట్నం డిమాండ్ చేయడాన్ని క్రూరమైన నేరంగా భావించలేమని వెల్లడించింది. సెక్షన్ ప్రకారం 498ఏ ప్రకారం క్రూరత్వం అనేపదానికి విస్తృతమైన అర్థం ఉంది. కట్నం కింద ఆస్తులు గానీ, విలువైన వస్తువులు గానీ ఇవ్వాలని డిమాండ్ చేయడం చట్టవిరుద్ధమే. అయితే, కట్నం కోసం మహిళను శారీరకంగా, మానసికంగా వేధించడం క్రూరత్వం అవుతుంది. కేవలం కట్నం డిమాండ్ చేశారని 498ఏ సెక్షన్ కింద కేసు పెట్టకూడదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరాలీతో కూడిన ధర్మాసనం గత ఏడాది డిసెంబర్ 12న ఆదేశాలు జారీ చేసింది.



# మణిపూర్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు!

**మైతేయిల కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు అల్లర్లకు దారితీసింది**


**తెలంగాణ ఆరె కటిక సంఘం పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**జాతీయ స్థాయిలో ఎస్సీ హోదా కల్పించాలన్న ఆరె కటిక సంఘం పిటిషన్‌పై విచారణకు నో**



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఆరె కటిక (ఖటిక్) కులస్తులను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. మణిపూర్‌లో జరిగిన అల్లర్లను ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ప్రస్తావించింది. కులాల జాబితాలో సవరణలు చేసే అధికారం కేవలం పార్లమెంట్‌కు మాత్రమే ఉంటుంది కాబట్టి.. పార్లమెంట్‌నే ఆశ్రయించాలని సూచించింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆరె కటిక కులస్తులను ఎస్సీల జాబితాలో చేర్చాలని కోరుతూ తెలంగాణ ఆరె కటిక (ఖటిక్) అసోసియేషన్ జనవరి 8న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చింది. కొన్ని రాష్ట్రాల్లో ఆరె కటిక కులస్తులు ఎస్సీ సామాజిక వర్గంలో ఉండగా, మరికొన్ని రాష్ట్రాల్లో వెనుకబడిన తరగతుల (ఓబీసీ) వర్గంలో ఉన్నారని ఆరె కటిక అసోసియేషన్ కోర్టుకు తెలిపింది. దీంతో వేరే రాష్ట్రానికి చెందిన అమ్మాయి లేదా అబ్బాయితో పెళ్లి జరిగినప్పుడు రిజర్వేషన్ల విషయంలో సమస్యలు ఎదురవుతున్నాయని పిటిషన్‌లో పేర్కొంది. శుక్రవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. సీనియర్ న్యాయవాది రహీమ్, రాజు సోంకర్‌లు పిటిషనర్ తరఫున వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతుండగా.. 'అసలు మీ పిటిషన్

(మిగతా 2వ పేజీలో)

# జర్నలిస్టుల సంక్షేమమే కాప్రా ప్రెస్ క్లబ్ లక్ష్యం:పటేల్ నరసింహ

**ప్రతి సభ్యునికి 5 లక్షల వ్యక్తిగత భీమా**

**ఐదు లక్షల రూపాయల కార్పస్ఫండ్ కు ఏర్పాట్లు**

**ప్రతి నెల జర్నలిస్టుల సాధక బాధకాలపై సమావేశం**

**అధ్యక్ష కార్యదర్శులుగా పటేల్ నరసింహ,కిరణ్ కుమార్**







జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్(489/2020)కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ,కిరణ్ కుమార్ లు అన్నారు. సీనియర్ జర్నలిస్టులు బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్ ల అధ్యక్షతన శుక్రవారం కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకొని సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పడిన కాప్రా ప్రెస్ క్లబ్ ను కొందరు తమ వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాలకి వినియోగించుకుంటున్నారని పలువురు జర్నలిస్టులు విమర్శించారు. ఈ సమావేశంలో కాప్రా ప్రెస్ సభ్యులై ఉండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఐదు లక్షల రూపాయలు వ్యక్తిగత భీమా తీసుకు రావాలని నిర్ణయించారు.అదే విధంగా కాప్రా ప్రెస్ క్లబ్ కు 5 లక్షల రూపాయల వరకు కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు.కాప్రా ప్రెస్ క్లబ్ పరిధిలోని జర్నలిస్టుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని,ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని సాధక బాధకాలపై చర్రించుకోవాలని పలువురు జర్నలిస్టులు నూతన కమిటీకి సూచించారు.కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీలో అధ్యక్షులు పటేల్ నరసింహ యాదవ్ (నవతెలంగాణ),ఉపాధ్యక్షులు జి.రోజారాణి,వెంకటాపురం రవి,దిలీప్ కుమార్,ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్ రావు (విజన్ ఆంధ్ర),సహాయ కార్యదర్శిలు డి.శ్రీనివాసరావు, జి.కె.ఆంజనేయులు,కోశాధికారి యాటరాజు,కార్యవర్గ సభ్యులుగా గంగికృష్ణ, వి.రామచంద్ర మూర్తి,ఎన్.నరేష్ నాయి,సలహాదారులుగా బెలిదే అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి, గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్,జి.శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా సర్వసభ్య సమావేశం ఎన్నుకున్నారు.త్వరలోనే కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం చేపట్టాలని అందుకు అతిథులుగా ఎంపీ,ఎమ్మెల్యే,పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులలు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,కాప్రా సర్కిల్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాసంఘాల సభ్యులు,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను ఆహ్వానించాలని నిర్ణయించారు



## త్వరలోనే... జిల్లా, మండలస్థాయి ఆడహాక్ కమిటీలు ఏర్పాటు

### ::: తెలంగాణ బీసీ జర్నలిస్టు ఫోరం

హైదరాబాద్, వార్త మిర్రర్ : తెలంగాణ బీసీ జర్నలిస్టు ఫోరం జిల్లా, మండల స్థాయి ఆడహాక్ కమిటీలను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ఆడహాక్ కమిటీ సమావేశంలో నిర్ణయించారు. బీసీ జర్నలిస్టు ఫోరాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. బీసీ సాధికారికత భవన్లో జరిగిన తొలి సమావేశంలో గౌరవ సలహా దారులు సినీయర్ జర్నలిస్టులు అంబటి సురేందర్ రాజు, కే వేణుగోపాల్,కైలాష్, , అధ్యక్షుడు నీలం వెంకన్న, కార్యనిర్వాహక అధ్యక్షుడు గోర శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షుడు ఇంద్రసేన్, ప్రధాన కార్యదర్శిగా బద్దుల శ్రీధర్ యాదవ్, కో ఆర్డినేటర్ దొమ్మాట వెంకన్న, ఆర్గనైగింగ్ కార్యదర్శిగా మహేశని లక్ష్మయ్య లు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో సాగుతున్న బీసీ ఉద్యమం బలోపేతానికి జర్నలిస్టులుగా తమ వంతు సహకారాన్ని అందించేందుకు సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో రాష్ట్ర అక్రిడేషన్, హౌసింగ్ కమిటీలలో బీసీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివక్ష పై చర్చించి, ఇకపై జనాభా దామాషా ప్రకారం బీసీ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేయాలని నిర్ణయించారు.

# రేవంత్ సర్కారు నిర్ణయం హర్షణీయం

## పెండింగ్ లేఔట్ల క్రమబద్ధీకరణకు అవకాశం



బాలాపూర్, వార్త మిర్రర్ : ఎన్నో ఏళ్లుగా అక్రమ లేఔట్ల పేరుతో ప్లాట్లు రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో, ప్లాట్ల యజమానులు పడుతున్న ఇబ్బందులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అన్నారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ కు లైన్ క్లియర్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సంబందించిన జీవో ని విడుదల చేసిందని ఆయన తెలిపారు . ఎన్నికలకు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎల్ ఆర్ ఎస్ కి లైన్ క్లియర్ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి, సంబంధిత శాఖల మంత్రులకు ధన్యవాదాలను తెలియజేస్తున్నట్లుగా నవారు మల్లారెడ్డి తెలిపారు. గత ఐదేళ్లుగా అక్రమ లేఔట్ల పేరుతో ఓపెన్ ప్లాట్లు రెజిస్ట్రేషన్ చేయకపోవటం ,ఎల్ ఆర్ ఎస్ కి దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధిత పర్మిషన్లు రాకపోవటం తో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది భూయజమానులు, ప్లాట్ల కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్లాట్ల యజమానుల ఇబ్బందుల గురించి ఈనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు . ముఖ్యంగా బడంగ్పేట్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్లాట్లు కొనుగోలు చేసిన భూ యజమానులు టిఆర్ఎస్ పాలనలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన తెలిపారు. గతంలో చేసిన వాగ్దానం మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎల్ ఆర్ ఎస్ కి సంబందించిన ఇబ్బందులు తొలగిస్తామని, లేటౌట్లను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పినట్లే ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని నవారు మల్లారెడ్డి గుర్తు చేశారు. సామాన్య భూయజమానులు పడుతున్న ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని పెండింగ్ లో ఉన్న లేఔట్ల క్రమబద్ధీకరణ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం వల్ల ప్రజలు హర్షాతిరేకాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన వెల్లడించారు.



## ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

హైదరాబాద్, వార్త మిర్రర్ : హిందూజాతీ గర్వించదగిన నాయకుడు, పోరాటపటిమ గల నేత శివాజీ మహారాజ్ జయంతిని బుధవారం మి హియాయత్ నగర్ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ సెంట్రల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతి వేరుకలకు సెంట్రల్ జిల్లా అధరక్షుడు లంకెల దీపకరెడ్డి ముఖ్య అథి దిగా హాజరై, అయిన విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముత్రించు ఏబీవీపీ నాయకులు సాయి, అభిషేక్ యాదవ్, బీజేపీ డివిజన్ వైన్ ప్రెసిడెంట్ అర్యాన్సింగ్ ఠాకూర్, తుల్జాబాయి, నంద కుమార్, బూతక నెం. 5 అధ్యక్షుడు రాజుగాడ్, తదితరులు పాఇన్నారు. ఈసందర్భంగా నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ... వచ్చే ఏడాది శివాజీ జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, సెలవుదినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారణ.




### జనం కోసం నడిచే.. జనం మెచ్చిన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు

### డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు, జనం కోసం నడిచే నాయకుడు, జనం మెచ్చిన జననేత, చింతల వెంకటేశ్వర్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మా నాయకుడు, చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిత్యం ప్రజల కోసం ఆలోచిస్తూ ప్రజలకు తోడుగా నిలుస్తూ ప్రజా నాయకుడిగా పేరున్న మా నాయకుడికి రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు




# కంటైనర్ వాహనం స్కూటినీ ఢీకొట్టడంతో వృద్ధుడు మృతి

## అతివేగంతో కంటైనర్ నడపడంతో ఆటో, రెండు డీసీఎంలు ధ్వంసం

మిర్యాలగూడ ,ఫిబ్రవరి 21:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు చౌరస్తా వద్ద శుక్రవారం ఉదయం 11గంటలకు అతివేగంగా, అజాగ్రత్తగా కంటైనర్ వాహనం ఢీకొని వాహనాలు ధ్వంసం కాగా ఒక వృద్ధుడు మరణించాడు. మిర్యాలగూడలోని శరణ్య గ్రీన్ హోమ్ కి చెందిన పెట్నకోటి భరతయ్య (83) పని నిమిత్తం మిర్యాలగూడలో అద్దంకి - నార్కట్ పల్లి హైవే నందిపహాడ్ బైపాస్ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతండగా గుంటూరు వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్లుతున్న ఒక కంటైనర్ నంబర్ ఎంహెచ్ 04 కెఎఫ్ 8358 లారి డ్రైవర్ తన వాహనాన్ని అతి వేగంగా, అతి అజాగ్రత్తగా నడిపి స్కూటినీ ఢీకొట్టగా భరతయ్య అక్కడే రోడ్డుపై పడి తలకు తీవ్ర రక్త గాయాలయి అక్కడే చనిపోయాడు. అదే సమయంలో కంటైనర్ డ్రైవర్ అదే స్పీడ్ లో అక్కడే ఉన్న ఒక ఆటోను, టీ స్టాల్ పక్కన ఆగి ఉన్న రెండు డిసిఎంలను ఢీకొట్టాడు. ఆటోలో ఉన్న డ్రైవర్ ధనుంజయకు స్వల్ప గాయాలయ్యాయి. రెండు డిసిఎంలు ధ్వంసమైనాయి. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కంటైనర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ టూ టౌన్ టౌన్ ఎస్ఐ బొలిశెట్టి రాంబాబు తెలిపారు.





## దేవరకొండ బాలికల పాఠశాలలో వ్యక్తిగత శుభ్రతపై అవగాహన

దేవరకొండ ఫిబ్రవరి 21 వార్త మిర్రర్ : ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ జిల్లా మహిళా సాధికారత కేంద్రంలో భాగంగా గుడ్ యూనివర్స్ ఎన్జీఓ సహకారంతో దేవరకొండ బాలికల హైస్కూల్లో కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, ఆహార నియమాల గురించి, కిశోర బాలికల రుతుక్రమ సమయంలో పాటించవలసిన జాగ్రత్తల గురించి ప్రాక్టికల్ గా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎస్పీ మౌనిక హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎస్పీ మౌనిక మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఆడపిల్లలను చదివించి వారిని సామాజికంగా, ఆర్థికంగా, ఎదగాలని, అప్పుడే పిల్లలకు రక్షణ ఉన్నత స్థానాలు అధిరోహిస్తారని వివరించడంతోపాటు వారికి అవగాహన రాహిత్యన్ని కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్స్ , పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో దేవరకొండ సిడిపిఓ శ్రీమతి చంద్రకళ గారు, ఏ సి డి పి ఓ లు అనురాధ, ఖతీజాబేగం, ఎంఈఓ మాతృ నాయక్, గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం రేబాక, ఎన్జీవో నిలోఫర్, జిల్లా మహిళా సాధికారత సభ్యులు రేబిక ,శ్రీదేవి, భాగ్యరాణి, ఐసీడీఎస్ సుపర్వైజర్స్,స్కూల్ టీచర్స్, మరియు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దు కోసం యుద్ధభేరి గోడ పత్రిక ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 21

సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 2 న హైదరాబాద్ ధర్నా చౌక్ లో యుద్ధభేరి నిర్వహిస్తున్నమని టి ఎస్ సీపీఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధరి మహేష్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ రాయికల్, మైతాపూర్, తాట్లావాయి, ఆలూరు లలో శుక్రవారం ధర్నా గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్, జిల్లా కోశాధికారి గొల్లపెల్లి మహేష్, భోగ శ్రీనివాస్, మండల నాయకులు వేల్పుల గంగారాజం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగరావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య ఉండడం వలన ఆ సమస్యను గ్రామ ప్రజల ముందుకు స్కూలు వాళ్ళు తీసుకురావడం జరిగింది... ఇట్టి విషయమై స్పందించిన బి.ఆర్.ఎస్ పార్టీ రాయికల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్ తల్లిదండ్రులైన బర్కం రాజం - మల్లు జ్ఞాపకార్థంగా పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ ను కొనిచ్చి శుక్రవారం రోజు తాజా మాజీ సర్పంచ్ దన్నపునేని రాంచందర్ రావు చే మరియు గ్రామ ప్రజల సమక్షంలో ప్రారంభించడం జరిగినది.. పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు , గ్రామ మాజీ ప్రజా ప్రతి నిధులు , గ్రామ ప్రజలు, యువకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మాతృభాషల పరిరక్షణ అందరి బాధ్యత...

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 21

మాతృభాషల తోనే విద్యార్థులకు సంపూర్ణ వికాసం లభిస్తుందని ఇటిక్యాల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాతృభాష తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేశారు. ఏ భాష అయిన వారి వారి సంస్కృతి సంప్రదాయాలు నాగరికతలకు అద్దం లాంటిదని, ఎన్ని భాషలు తెలిసిన భావోద్వేగాలు, ఆలోచనలు మొదటగా మెదిలేది మాతృభాష లోనేనని, మన మనసులో ఉద్భవించే ఆలోచనలను అత్యంత సహజంగా, స్పష్టంగా మాతృభాషలో వ్యక్తికరించగలిగినట్లు ఇతర భాషల్లో వ్యక్తి కరిగించలేమని, మాతృభాష లోనే విద్యాబోధన శ్రేయస్కరమని అన్నారు. మాతృభాషలలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజంగి రాజేశం, ముక్కెర శేఖర్, ఎద్దండి రమేష్ రెడ్డి, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, నాగలక్ష్మి, స్వర్ణలత, శ్రీలత, నీరజ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రోజు 30 నిమిషాలు

## ధ్యానం, యోగ సాధన చేస్తే ఆరోగ్యం మీ సొంతం

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

ధ్యానం, యోగా, తాయ్ చి.. సాధన చేసేవారు అనేక రకాలుగా..శ్వాసను నియంత్రిస్తూ ఉంటారు. ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టడానికీ శ్వాస వ్యాయమాలు హెల్ప్ చేస్తాయి. డీప్ బ్రీత్ ఎక్సర్‌సైజ్‌లు నాడీ వ్యవస్థను చురుగ్గా చేస్తాయి. ఇవి ఒత్తిడి నుంచి మనల్ని బయటపడేసి శరీరం, మనస్సును శాంతపరచడానికి సహాయపడతాయి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి, శరీరానికంతటికీ ఆక్సిజన్ సక్రమంగా అందేలా చేస్తాయి. రక్తపోటును తగ్గించి గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి, హృదయ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శ్వాసవ్యాయామాలు.. మైండ్‌ఫుల్‌నెస్‌ను ప్రోత్సహించి మనస్సును ప్రశాంతంగా ఉంచుతాయి. ఫోకస్‌ను ఏకాగ్రతను పెంచుతాయి. శరీరంలో వాపును తగ్గించి తెల్ల రక్తకణాల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. శ్వాస వ్యాయామాలు జీర్ణక్రియలో పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది. ఇది మెరుగైన గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది. దీర్ఘకాలిక నొప్పి, కండరాల బలహీనతతో బాధపడేవారికి శ్వాసవ్యాయామాలు సహాయ పడతాయి. అంతేకాదు నిద్రపట్టని వారు నిద్రలో నాణ్యతను గమనిస్తారు. నిపుణుల సూచనల ప్రకారం మేం ఈ వివరాలను మీకు అందించాం. ఇది కేవలం మీ అవగాహన కోసమే. ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడం మంచిది. అంటున్నారు

# యాదాద్రి రైల్వే స్టేషన్' రూపం మారుతోంది. ఆలయం రూపం వచ్చేలా అభివృద్ధి

## “అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్” రైల్వే స్టేషన్ ను ఆధునికరిస్తుంది






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి రైల్వే స్టేషన్ రూపురేఖలు మారుతున్నాయి “ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్” లో భాగంగా రైల్వే శాఖ పలు రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తోంది. ఇందులో భాగంగా యాదాద్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. తాజా అప్డేట్స్ ఇక్కడ చూడండి%%రైల్వే ప్రయాణీకులకు సరికొత్త అనుభూతితో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను భారత రైల్వే చేపడుతోంది. ఇందుకోసం “ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్” ను తీసుకొచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణలోని పలు రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు.రైల్వే ప్రయాణీకులకు సరికొత్త అనుభూతితో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను భారత రైల్వే చేపడుతోంది. ఇందుకోసం “ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్”ను తీసుకొచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణలోని పలు రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు.అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. యాదాద్రి రైల్వే స్టేషన్‌ను పునర్ అభివృద్ధి చేస్తున్నారు.మొత్తం రూ.24.5 కోట్లతో యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి పనులను చేపట్టారు. దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌లు కూడా ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే విడుదల కూడా చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.యాదాద్రి రైల్వే స్టేషన్‌ను పునర్ అభివృద్ధి చేస్తున్నారు.మొత్తం రూ.24.5 కోట్లతో యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి పనులను చేపట్టారు. దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌లు కూడా ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే విడుదల కూడా చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు.

# కెసిఆర్ పదేండ్ల పాలన.. 12 నెలల ప్రజా పాలన ప్రజల ముందు చర్చ పెడదాం

## ముక్కు నేలకు ఎవరు రాయాలో ప్రజలే చెప్తారు

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు, 10 సంవత్సరాల కేసీఆర్ పాలన-12 నెలల కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజల ముందు చర్చ పెడదాం.! ఏ జిల్లాలో, ఏ నియోజకవర్గాల్లో మీరే చెప్పాలి అన్నారు బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్. 6 గ్యారెంటీలను అమలు చేయలేక అప్లికేషన్ల పేరుతో సంవత్సరం గడిపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కనీసం గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా అమలు చేయలేక మాటలతో కాలం గడుపుతున్నారని అన్నారు. సంవత్సరం దాటిపోయిన రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు చేయలేదు. ప్రాజెక్టులు కట్టింది లేదు. గ్రామాలను అభివృద్ధి చేసింది కూడా లేదు. మీరు మాత్రం పదేళ్ల పాలనకు పోటీపడుతూ సంవత్సరంలోనే అప్పు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతు భవనాల్లో 2 లక్షల రైతు రుణమాఫీ ఎంతమందికి ఇచ్చారు, పెంచుతామన్న రైతు బంధు ఎంత పెంచారో, 500 బోనస్ ఎవరికిచ్చారో, రైతులతో చర్చకు కాంగ్రెస్ నాయకులు సిద్ధం కావాలి అని తెలిపారు. లేదా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మీరు పెంచుతామన్న వృద్ధాప్య పింఛన్లు, మహిళలకు ఇచ్చిన నెలకు 2500/ హామీ, మీరు ఇస్తానన్న తులం బంగారం, విద్యార్థులకు ఇస్తానన్న స్కూటీలు, ఉచిత కరెంటు ఎంతమందికి వస్తుందో, గ్యాస్ 500 కు ఎంత మందికి వస్తుందో, చెప్పడానికి చర్చకు సిద్ధం కావాలని అన్నారు యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





## బిఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారాలను ఖండించిన బిజెపి నాయకులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :21 ..బడంగ్పేట్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించిన బడంగ్పేట్ బిజెపి పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి. రామిడి వీర కర్ణ రెడ్డి.రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి. మరియు చిత్రం శ్రీనివాస్ శుక్రవారం వారు కాలనీల సమస్యలు, రోడ్లు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయని నిరసన తెలిపి బడంగ్పేట్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సమస్యలను ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. కబ్జాదారులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పెంచి పోషిస్తున్నారని ఫైర్ అయ్యారు. వరద నీరు పోకుండా పెద్ద బావి ఆనంద్ రెడ్డి ఏకంగా నాలాను కబ్జా చేసి ఫంక్షన్ హాల్ ను నిర్మించి, కాలనీలా డ్రైనేజీ వ్యవస్థను నాశనం చేశారన్నారు.బిజెపి నాయకులు నాలను కబ్జా చేసి మట్టి పోశారు అని మీడియా సమావేశంలో మాట్లాడడం దెయ్యాలు వేదాలను వల్లించినట్టుగా ఉందని ఎద్దేవ చేశారు. బడంగ్పేట్ కాలనీల సమస్యలపై పోరాడుతున్న మహేశ్వరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పై వ్యక్తిగత దూషణలను చేయడం మానుకోవాలని హెచ్చరించారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### - విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే స్వయం పరిపాలన దినోత్సవం

మునుగోడు వార్త మిర్రర్ ప్రతినిధి

మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రి, ఎంపీ,ఎంఎల్ఏ,వివిధ రకాల అధికారులుగా,ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌస్ బాబా గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, శ్రీకాంత్,అన్నమేరి, మరియమ్మ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, పాల్గొన్నారు.



## కుల గణనలో రజకుల జనాభా

## తక్కువగా చూపించడం తీవ్రంగా ఖండిస్తున్నాం ? గోపి రజక

### - కామారెడ్డిలో రజక ఓటర్లను సగానికి కుదించడం దేనికి సంకేతం ? జువ్వాడి శ్రీకాంత్

కామారెడ్డి, ఫిబ్రవరి 21(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్):తెలంగాణ రాష్ట్రంలో రజక కులస్తుల జనాభా బీసీల్లో 4వ స్థానంలో ఉన్నట్లు గతంలో చూపించడం జరిగింది కాని ఈ ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో జనాభాను, ఓటర్లను సగానికి కుదించడంలో ఆంతర్యమేమిటి ప్రభుత్వం తెలపాలని గోపి రజక అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు మచ్చర్ల శ్రీకాంత్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మచ్చర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... కామారెడ్డి జిల్లాలో 4 నియోజకవర్గాలలో దాదాపుగా 50 వేల ఓటర్లు గతంలో ఉంటే ఈ ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో సగం చూపెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్ళీ రీ సర్వే చేస్తున్నప్పుడైన సరైన లెక్కలతో మాకు న్యాయం చేయాలని అదేవిధంగా మా స్థానం ఎంటో చెప్పాలని కోరారు.రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ సరైన లెక్కలు చూపించి స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం మాకు సీట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్, రాచమల్లు రాజశేఖర్ జిల్లా సీనియర్ నాయకులు కోటని నర్సింలు తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఉప్పల లింగస్వామి,ఎండి అక్బర్ అలీ

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి21(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చిలువేరు(వెల్డింగ్ షాప్) వెంకటేష్ -పుష్పలత దంపతుల కుమారుడు కిరణ్ కుమార్- లావణ్య( శివాని) ల వివాహ%శీ% శ్రీ వెంకటేశ్వర గార్డెన్, ఫంక్షన్ హాల్ లో వారి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ఎండి అక్బర్ అలీ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వందనపు రమేష్, అంతటి స్వామి, చిలువేరు అంజయ్య, గునిగంటి రాజు, సింగం కృష్ణ,కొల్లూరి నవీన్, చిలువేరు వెంకటేష్ చిలివేరు మారుతి తదితరులు పాల్గొన్నారు




## జాట్ సమాజ్ ట్రస్ట్ నూతనంగా నిర్మించిన శివ్ జి మందిర్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న మాజీ మేయర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :21 ..

మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ వినాయక హిల్స్ కాలనీలో జాట్ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శివ్ జి మందిర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న లిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి జాట్ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువా కప్పి షీల్డ్ ఇచ్చి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ప్రతాప్ రెడ్డి, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు





## షిర్డీ సాయి బాబా దేవాలయ 23వ వార్షికోత్సవం

### భక్త బృందంచే సాయినాధునికి అభిషేకాలు

భువనగిరి, ఫిబ్రవరి 21( వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండసోమరం గ్రామంలోని శిరిడి సాయి దేవాలయ 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు పతావిష్కరణ , 7 గంటలకు గణపతి హొమం , 8 గంటలకు ధుని పూజా , 8 గంటల 30 నిమిషాలకు బాబాకు ప్రత్యేక అభిషేకాలు , మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి 12 గంటల 30 నిమిషాలకు సాయి తీర్థప్రసాద వితరణ, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అర్చక స్వాములచే నవగ్రహాల పూజా కార్యక్రమాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయి బాబా గుడి అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ పెద్దలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బాబా 23వ వార్షికోత్సవం సందర్భంగా రావి శ్రీనివాస్ రెడ్డి దీపిక దంపతులు కుటుంబ సభ్యులు సుమారు 600 మందికి పైగా మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రావి నరసింహారెడ్డి సుమతి , రావి వెంకటరెడ్డి సుమలత , అధ్యక్షులు రావి శ్రీహితి రాజేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు కాటిక జంగయ్య అనుజారాణి , జుబితా శ్రీనివాసరెడ్డి గ్రామంలోని పెద్దలు , గ్రామస్తులు , సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ధర్నాను జయప్రదం చేయాలి:టిడబ్ల్యూజేఎఫ్



కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 21:జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న జరగనున్న కలెక్టరేట్ వద్ద ధర్నానుజర్నలిస్టులు జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్ల స్థలాలు. అక్రిడిటేషన్ కార్డులు. హెల్త్ కార్డులు. పెన్షన్ స్కీమ్. చిన్న. మధ్యతరగ పత్రికలకు గుర్తింపు. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్లను గత దశాబ్ద కాలంగా జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు పెడుతున్న పాలకులు పెడచెవిన బెడుతూ జర్నలిస్టుల సమస్య లను పరిష్కరించకుండా కాలం గడుపుతున్నారని విమర్శించారు. 2014 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నించకుండా దాటవేస్తూ వచ్చిందని తప్పుపట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి. అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను గుర్తుంచుకొని వాటిని పరిష్కరించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న భారీ ధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.



## పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గా డాక్టర్ జి వి రమేష్

మిర్యాలగూడ , ఫిబ్రవరి 21:- (వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గా డాక్టర్ జివి.రమేష్ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఆయన డిప్యూటీ డైరెక్టర్ గా నాగర్ కర్నూలు జిల్లాలో పనిచేస్తూ జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతిపై నల్లగొండ జిల్లాకు వచ్చారు. సంయుక్త సంచాలకులుగా విధుల్లో చేరిన సందర్భంగా తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ల నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి.అజీముద్దీన్, ఏంఏ.జానీపాష, సుజాత నాగరాజు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# కిన్నెర హరికృష్ణపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

### కావాలని అధికార పార్టీ నాయకులను బదనాం చేస్తున్న మీడియా చానళ్లు

### ముకురోజు రాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు

దేవరకొండ ఫిబ్రవరి 21 వార్త మిర్రర్ :యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ పై వచ్చిన ఆరోపణలు అవాస్తమని ఇందులో స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు కిన్నెర హరికృష్ణపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ చేసిన ఆరోపణలు అవాసమని దేవరకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కు రోజు రాజు అన్నారు, శుక్రవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూచందంపేట మండలం లోని 4 గ్రామాల మాజీ సర్పంచ్ లు తమ గ్రామాలలో 2022-2023 సంవత్సరం లో పల్లె ప్రకృతి వానలు మరియు బృహత్ వనాల పనులకు సంబందించిన బిల్లులు వారి పదవి కాలంలో ఉన్నప్పుడు పని చేసిన వాటికి ఎంబి ద్వారా వారికి "చెక్ పవర్" ఉన్నందున కొంత బిల్లు లు తీసుకున్నారు, అనంతరం మిగిలిన పెండింగ్ బిల్లులు గత ప్రభుత్వం విడుదల చేయలేదు, కాలక్రమేనా వారి పదవి కాలం పూర్తయిన తర్వాత గ్రామ పంచాయతీ ఖాతాలో "బిల్లులు" జమ చేస్తే కొత్తగా ఎన్నికైన పాలక వర్గం మరియు సర్పంచ్ లు తమకు ఇవ్వరని భావించి. చట్టపరంగా ఎంబి రికార్డులు ఉన్నందున మాజీ సర్పంచులు "కిన్నెర ట్రేడర్స్" ద్వారా వారికి బిల్లులు చెల్లించాలని ఎంపీడీవో కి వ్రాత పూర్వకంగా మాజీ సర్పంచులు విన్నవించుకున్నారు, తదనంతరం ఎంపీడీఓ సైతం జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ (పీడీ) కి వివరించగా "ట్రేడర్" ద్వారా తీసుకునే అవకాశం ఉన్నందున " కిన్నెర ట్రేడర్స్" ద్వారా బిల్లులు చెల్లించడం జరిగింది. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదు కావాలని కొందరు అగ్రకులాల నాయకులు తమ నాయకుని



ఎదుగుదలను చూడలేక లేనిపోని అబండాలు వేసి కాంగ్రెస్ పార్టీకి మాయని మచ్చ తీసుకొస్తున్నారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముకు రోజు రాజు అన్నారు, కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న అసమ్మతి నేతలు, మరియు ఎమ్మెల్యే కు గిట్టని వారు, ప్రతిపక్ష పార్టీతో చేతులు కలిపి ఉద్దేశ్యపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే ను , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ బద్నామ్ చేయడానికి కుట్రలు పన్నిన్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైఎస్ కరుణాకర్ దేవరకొండ, చింతపల్లి, చందంపేట, కొండ మల్లేపల్లి, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మంగ్య నాయక్, మహమ్మద్ ఇస్మాయిల్, కొండ్రపల్లి సుజిత్ యాదవ్, దుబ్బాచరణ్, నేనావత్ మోతిలాల్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, రసీల్ తదితరులు పాల్గొన్నారు,

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా బుడిగ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నిక

దేవరకొండ ఫిబ్రవరి 21 వార్త మిర్రర్ :

ఈనెల 19 20 తేదీలలో జరిగిన SFI నల్లగొండ జిల్లా 45వ మహాసభల్లో నూతన జిల్లా కమిటీ 28 మందితో ఎన్నుకోవడం జరిగింది. అందులో నుండి ఆఫీస్ భేరర్స్ గా 10 మంది, జిల్లా కమిటీ సభ్యులుగా 18 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. దేవరకొండ డివిజన్ నుండి విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ మారుమూల దుగ్యాల గ్రామం నుండి వచ్చి విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోరకై ఒక మండల అధ్యక్షుడిగా, కార్యదర్శిగా డివిజన్ అధ్యక్ష కార్యదర్శిగా, నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శిగా, నేడు ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉద్యమాలను ఉధృతం చేయడానికి ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు జిల్లా కేంద్రం, ప్రజాతంత్ర బాధ్యులు నామీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషకరమని అన్నారు అదేవిధంగా దేవరకొండ ప్రాంతం నుండి జిల్లా కమిటీ సభ్యులుగా జెల్లెల్ల ఇది రాములు, పొట్ల రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని భవిష్యత్తులో బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తూ, దేవరకొండ నియోజకవర్గంలో బలమైన విద్యార్థి సంఘంగా ఇందు వరుసలో ఉంచడం కోసం రాజీ లేని సమరశీల ఉద్యమాల నిర్వహించడం కోసం సర్వం ఎస్ఎఫ్ఐ ఉద్యమాలకు కేటాయిస్తూ విద్యారంగా సమస్యలు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8000 కోట్ల పైచిలుకు రూపాయలు విడుదల చేయాలని, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించి వారి ఆకలి తీర్చాలని అదేవిధంగా హాస్టల్ లో ఉన్నటువంటి విద్యార్థులు ఉడికే ఉడకనన్న నీల సాంబార్ తోటి రోజులు గడుస్తున్నటువంటి పరిస్థితి కనిపిస్తుందని తక్షణమే వీటన్నిటి సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాల నిర్వహిస్తామని అన్నారు.





## ఎఫ్ టిఎల్ ఎర్రకుంట చెరువును పునరుద్ధరిస్తామం... మారేడుపల్లి తహసీల్దార్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 21.... తార్నాక ఎర్రకుంట చెరువు ఎఫ్ టి ఎల్ పరిరక్షణకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని మారెడుపల్లి తహసీల్దార్ భీమయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి తార్నాక ఎర్రకుంట చెరువును ఆయన సందర్శించారు. తూము, చెరువు భూములను పరిశీలించారు. ఎఫ్టీఎల్ , వాటర్ బాడి చెరువు నిర్మాణంపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీలైనంత తొందరగా అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో ఎఫ్టిఎల్ నిర్ధారణ చేసి ఎర్రకుంట చెరువును పునరుద్ధరిస్తామన్నారు. చెరువు భూముల్లో ఏలాంటి ఆక్రమణలు చేపట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ శుక్లజా, ఏఈ సతీష్, అశోక్ తదితరులున్నారు. చెరువు భూముల్లో వెలసిన హోర్డింగ్ లపై స్థానికుల ఫిర్యాదు. ఎర్రకుంట చెరువు భూముల్లో ఇటీవల అక్రమంగా చేపడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గొలుసుకట్టు చెరువుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు కొమ్మగళ్ల వెంకటేష్, మధు తదితరులు అధికారులను ప్రశ్నించారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమం

### - డిండి పోలీస్ స్టేషన్లో అందుబాటులో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస

డిండి ఫిబ్రవరి 21 వార్త మిర్రర్ :: ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా రేపు అనగా శనివారం డిండి పోలీసు స్టేషన్లో ఉదయం 11.00 గంటలకు మీట్ యువర్ యస్పి కార్యక్రమాన్ని నిర్వహించానున్నారని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఆ మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల గురించి ఎస్పి గారిని స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అలెగ్జాండర్ కు ఓయూ డాక్టరేట



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 21... ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగంలో పాల శ్రీనివాస్ అలియాస్ అలెగ్జాండర్ డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో "యూజ్ ఆఫ్ డిజిటల్ రిసోర్సెస్ ఫర్ రీఎన్ఫోర్సింగ్ ది ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఆఫ్ లెర్నర్స్ ఎట్ ద టెర్షరీ లెవెల్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి అలెగ్జాండర్ సమర్పించిన పరిశోధనా గ్రంధాన్ని పరిశీలించిన ఓయు ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు పీహెచ్డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థి దశలో టిఆర్ఎస్వి, ఎంఎస్ఎఫ్ లలో క్రియాశీలకంగా పని చేసిన ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తో పాటు ఆత్మగౌరవ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యార్థి నాయకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.





## రాచకొండ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 21(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్ ): యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపుర్ మండల రాచకొండలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. అట్టి బ్రహ్మోత్సవాల పోస్టర్లను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ దాత కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నాయకులు చల్లూరు మురళీధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి, ఎండి అక్బర్ అలీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, నోముల మాధవరెడ్డి ,బిక్షపతి నాయక్, కార్యదర్శి ఏపూరి సతీష్, బుజ్జి నాయక్, రాజప్ప కమిటీ అధ్యక్షులు కృష్ణ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేశం, అంజిరెడ్డి, గాలయ్య, కిషన్ నాయక్, రఘు నాయక్, శ్రీరామ్ నాయక్, జగన్ నాయక్, రిపోర్టర్ సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే బాలు నాయక్

గుడిపల్లి ఫిబ్రవరి 21 వార్త మిర్రర్ :గుడిపల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో అంగరంగ వైభోగంగా నిర్వహించిన "పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి" కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి,శాలువాతో సత్కరించారు.ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గ ప్రజలంతా సుఖశాంతులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించడం జరిగింది.ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి నిరుపేదలకు అండగా నిలుస్తాం అన్నారు.మా ప్రజా ప్రభుత్వ ప్రయత్నానికి ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మణిపాల్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోధ్య నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మాజీ



ఎంపీపీలు తేర సత్యం రెడ్డి, పాలింక,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజి ఎంపీటీసీ నారాయణ నాయక్,యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అంటే నీకెందుకంత భయం

**కేసీఆర్ పై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు "బక్కని నర్సింహులు" ఆగ్రహం**

**కేసీఆర్ వ్యాఖ్యలపై టీడీపీ మండిపాటు**

**తెలంగాణను నాశనం చేసిందే కెసిఆర్**

**ఏ విజన్ లేని నాయకుడు కేసీఆర్**

**చంద్రబాబు జోలికి వస్తే ఖబడ్దార్**

**షాద్ నగర్ మీడియా సమావేశంలో "బక్కని" ఫైర్**





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంటే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎందుకంత భయమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో రూపంలో తెలంగాణ రాజకీయాల్లో వస్తున్నారని కెసిఆర్ ఇటీవలే వ్యాఖ్యలు చేయడం అర్ధరహితమని బక్కని విమర్శించారు. ప్రాంతాల పేరిట వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థ బుద్ధితో వ్యవహరించిన "కేసీఆర్" చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల ఓ విజన్ కలిగిన నాయకుడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 20-20 విజన్ ద్వారా అభివృద్ధి చేశారని అదేవిధంగా ప్రస్తుత తరుణంలో 2047 విజన్ కలిగిన నాయకుడని వివరించారు. మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విజన్ లేని నాయకుడని విమర్శించారు.ప్రాంతీయ వైశ్యామ్యాలను రెచ్చగొట్టి ఇరు ప్రాంతాలను విడదీసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కాలికి ముళ్ళు గుచ్చితే పంటితో తీస్తానని చెప్పిన కేసీఆర్ చంద్రబాబుపై విషం కక్కుతుండడం ఆశ్చర్యం వేస్తుందని అన్నారు. ఎవరి చరిత్ర ఏమిటో తెలుసుకోవాలి..? పూర్వం అరబ్ దేశానికి చెందిన కులి కుతుబ్ షా ఈ ప్రాంతాన్ని పాలించారని ఆయన తర్వాత టర్కీ దేశస్థుడైన నిజం రాజ్యాన్ని పాలించారని, హైదరాబాద్ రాష్ట్రం విలీనం తర్వాత మొదట పశ్చిమ బెంగాల్ కు చెందిన మిలటరీ అధికారి జయంత్ నాథ్ చౌదరి, కేరళకు చెందిన ఐసీఎస్ అధికారి ఎంకే వెల్లోడి, అదేవిధంగా 1952లో షాద్ నగర్ కు చెందిన బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి పాలించారని గుర్తు చేశారు. కర్ణాటక జిల్లాలు హైదరాబాద్ పరిధిలో ఉండగా పాలించారని ఇవన్నీ చరిత్రలు కేసీఆర్ కు తెలియదా అని బక్కని ప్రశ్నించారు. హైదరాబాద్ రాష్ట్రంలో తిరుపతిలో మిలిటరీ సెంటర్ గా ఆనాడు తెలుగువారు అక్కన్న, మాదన్నలు వారు రాసిన పుస్తకంలో ప్రస్తావించలేదా అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎవరేవరు ఎక్కడి నుండి వచ్చారు అని ప్రజలకు చరిత్ర ద్వారా తెలుస్తాయని అన్నారు. విడిపోయిన అన్నదమ్ముల వలె ఉండాలని చెప్పిన కేసీఆర్ తను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ప్రగతి భవన్ కు ఆహ్వానించలేదా? అనీ తెలిపారు. రాయలసీమ పర్యటన సందర్భంగా ఆంధ్ర చేపల పులుసు తిని రాయలసీమను రత్నాలసీమ చేద్దాం అని ఆనాడు ప్రకటించలేదా అని ప్రశ్నించారు. టిడిపితో పొత్తు పెట్టుకుంటే కేసిఆర్ ను గెలిపించలేదా..తెలుగుదేశం పార్టీతో అన్నాడు కేసీఆర్ పొత్తు పెట్టుకుని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యుడుగా గెలవలేదని భక్తని నర్సింహులు ప్రశ్నించారు. టిడిపి శ్రేణులు కెసిఆర్ కు ఆనాడు ఓట్లు వేసి గెలిపించలేదా అని ప్రశ్నించారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ప్రాంతంలో భూముల విధ్వంసాన్ని సృష్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. ధరణి పేరుతో రైతుల భూములను కొల్లగొట్టి కాస్తు కాలాన్ని నాశనం చేసింది కేసీఆర్ అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఇంత మేలు జరిగిందో ఈ గ్రామానికి వెళ్ళిన ప్రజలు చెబుతారని అన్నారు. మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కుట్రపూరిత విద్వేషాలతో మాట్లాడడం మానేయాలని అలా మాట్లాడితే ఖబర్దార్ అని బక్కని నర్సింహులు హెచ్చరించారు..

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డికి గెలుపు కు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**పి ఆర్ టి యు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం**

దేవరకొండ ఫిబ్రవరి 21 వార్త మిర్రర్ :పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి డివిఎస్ ఫణికుమార్ లు అన్నారు. దేవరకొండ పట్టణంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో శుక్రవారం నాడు విలేకరుల సమావేశాన్ని టి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో భాగంగా దేవరకొండ డివిజన్ స్థాయిలోని ఎనిమిది మండలాలలో విస్తృత ప్రచారం చేపట్టామని వారు తెలిపారు.దేవరకొండ మండల శాఖ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో కల్పించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. పీఆర్టీయూ తోనే ఉపాధ్యాయులది ప్రతి సమస్యను పరిష్కారం అవుతుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ జీపీఎఫ్, మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ను అందజేస్తామని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు....రాష్ట్రంలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు



తమ న్యాయమైన సమస్యలను గెలిచిన ఆరు నెలల్లోనే పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా శ్రీపాల్ రెడ్డి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి సుంకరి భిక్షంగౌడ్ కాలం నారాయణ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి బసిరెడ్డి రవీందర్ రెడ్డి కొర్ర లోక్య నాయక్ ధర్మానాయక్ మూనా అంజయ్య చంద్రశేఖర్ దామోదర్ శేఖర్ నారాయణ సింగ్ రఘు వర్ధన్ రావు శంకర్ గంగాధర్ శివ నక్క వెంకట్ క్రాంతి కుమార్ అశోక్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు
## కిన్నెర హరికృష్ణపై అసత్య ఆరోపణలను సహించేది లేదు

దేవరకొండ ఫిబ్రవరి 21 వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గం లోని ఐబి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ పై వస్తున్న అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు, చందంపేట మండలంలోని పలు గ్రామంలో ఉపాధి హామీ పథకం పల్లె ప్రకృతి వనంలో పనిచేసిన కూలీల నిధులను కిన్నెర ఫౌండేషన్ లో ఖాతా తీసి అందులో జమ చేసుకొని ఆ నిధులను నిర్వీర్యం చేశారని చందంపేట మండలంలోని కొంతమంది దుష్టశక్తులు కిన్నెరా హరికృష్ణపై అవినీతి ఆరోపణలు మోపడం జరిగిందని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో దళితుడైన కిన్నెర హరికృష్ణ ఎదుగుదలను చూసి కొంతమంది కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆయనపై అవినీతి ఆరోపణల బురద చల్లి ఆయన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీయాలని కొంతమంది రాజకీయ నాయకులు కుట్ర పొందుతున్నారని అన్నారు, గత సంవత్సరంలో చందంపేట ఉపాధి హామీ నిధులలో అనేక అక్రమాలు జరిగిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇప్పుడు కిన్నెర హరికృష్ణ ఆరోపణలు చేస్తున్న నాయకులు ఆరోజుల్లో ఎందుకు మౌనంగా ఉన్నారు సమాధానం చెప్పాలని అన్నారు, ఎదుగుతున్న దళిత రాజకీయ నాయకులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని అన్నారు.కిన్నెర హరికృష్ణ పై ఈగ వాలిన సహించేలేదని అన్నారు దేవరకొండ నియోజకవర్గం లో ఒక మాదిగ బిడ్డ ఎమ్మెల్యేతో ఉండడం కొంతమంది రాజకీయ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ అంశంపై మాదిగ సంఘాల నాయకులు ఖండించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంబవ్, దుబ్బ చరణ్ , దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ, కొమ్ము రాజశేఖర్, యాదయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ ఘనంగా నిర్వహించాలి
### - రమావత్ పాండు నాయక్



చందంపేట ఫిబ్రవరి 21 వార్త మిర్రర్ :వెనుకబడ్డ గిరిజన మారుమూల ప్రాంతం చందంపేట మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ హోదాలలో ఉన్న అధికారులు ఆదివారం దేవరకొండ పట్టణంలో బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించాలని బంజారా సేవా సంఘం చందంపేట మండల అధ్యక్షులు రమావత్ పాండు నాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు సందర్భంగా దేవరకొండ బంజారా భవన్ బోగ్ బండారో కార్యక్రమం నిర్వహించబడును. అనగా ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు దేవరకొండ బంజారా భవన్ దగ్గర జరుపబడును, ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు,ఎంపీడీఓ .ఎమ్మార్వో. సీఐ .ఎస్సై. ,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు ఉపాధ్యాయులు, బంజారా సంఘం నాయకులు, వివిధ బంజారా సంఘాలు నాయకులు, పాల్గొన్ననున్నారు కావున మీరు సహకాలంలో వచ్చి భోగి బండారు కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా మనవి, జై సేవాలాల్ మహారాజ్, జై మేరా మయాడి ఆశీస్సులు తీసుకోవాలని అని ఆయన అన్నారు.



## శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర సహిత గణపతి సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

దేవరకొండ ఫిబ్రవరి 21 వార్త మిర్రర్ ::దేవరకొండ మండలం పడమటపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర సహిత గణపతి సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా శుక్రవారం నాడు గణపతి పూజ పుణ్ పంచాంగన్య రాసిన త్యాగశాల ప్రవేశం అఖండ దీపారాధన అగ్ని ప్రతిష్టాపన దేవాలయంలో అర్చకులు చే ఘనంగా నిర్వహించారు. అనంతరం వాస్తు పూజ నవగ్రహ ఆరాధన బ్రహ్మకలశాపన పంచామృత ఆదివాసం ఆలయ కమిటీ గ్రామ పెద్దల సమక్షంలో దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయంలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా ఎంపిడిఓస్ టిజిఓ ఫోరం
## ప్రధాన కార్యదర్శిగా శర్మ, ఉపాధ్యక్షులుగా జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ , ఫిబ్రవరి 21:- (వార్త మిర్రర్)

నల్లగొండ జిల్లా మండల పరిషత్ అధికారుల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం (టీజీఓ)ఎన్నికలలో అధ్యక్షుడిగా కొండమల్లేపల్లి ఎంపిడిఓ జె.బాలరాజరెడ్డి,మిర్యాలగూడ ఉపాధ్యక్షులుగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన శాలిగౌరారం మండలం ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ ప్రధాన కార్యదర్శిగా, సంయుక్త కార్యదర్శిగా డిఆర్డిఓ ఏపిడి నవీన్ కుమార్, కోశాధికారిగా కేతేపల్లి మండలం ఎంపిడిఓ బి.శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులుగా నాంపల్లి ఎంపిడిఓ మేరీ సూర్యకుమారి, చిట్యాల ఎంపీడీఓ ఎస్.జయలక్ష్మి, మర్రిగూడ ఎంపీడీఓ సి.మున్నయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనీ ఎన్నికల అధికారి, జడ్పి సిఇఓ ప్రేమ్ కరణ్ రెడ్డి తెలిపారు. వారి ఎన్నిక పట్ల మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది హర్షం ప్రకటించారు.



## మిర్యాలగూడలో ప్రభుత్వ టీచర్ ఇంట్లో పట్టపగలు చోరీ
## బంగారు ఆభరణాలు అపహరణ

మిర్యాలగూడ ఫిబ్రవరి 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో గురువారం మధ్యాహ్నం పట్టపగలు దొంగతనం జరిగింది. పట్టణంలోని సీతారాంపురం కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రషీద బేగం రోజు మాదిరిగా గురువారం విధులకు గాను స్కూల్ వెళ్ళింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు అపహరించారు. సాయంత్రం ఐదు గంటలకు ఇంటికి వచ్చిన ఉపాధ్యాయరాలు ఇంటికి ప్రధాన దర్వాజ తాళం పగిలిపోట్టి ఉండడం, వెనుక నుంచి తలుపు తీసి ఉండడంతో గుర్తించి లోపలికి వెళ్లి చూడగా బీర తాళం పగలగొట్టి అందులో ఉన్న సుమారు ఐదు తులాల బంగారు ఆభరణాలు అపహారణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. టూ టౌన్ ఎస్ఐ రాంబాబు సంఘటన చేరుకొని పరిసరాలను పరిశీలించారు. నల్గొండ నుంచి వచ్చిన క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు సిఐ నాగార్జున తెలిపారు.




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పన్నాల
## గోపాల్ రెడ్డికి మద్దతు తెలిపిన ప్రొ, కోదండరాం

మిర్యాలగూడ ,ఫిబ్రవరి 21:-( వార్త మిర్రర్) వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి జరిగే ఎన్నికలలో స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డికి ప్రొఫెసర్ కోదండరాం సంపూర్ణ మద్దతు తెలియజేశారు. విద్యార్థిని నాయకునిగా, ప్రభుత్వ ఉద్యోగ సమయములో ఉపాధ్యాయుల సమస్య లపై నిరంతరం పోరాడిన వ్యక్తి అని, తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక కార్యక్రమాలలో, తెలంగాణ జన సమితి పార్టీ నాయకునిగా ప్రజా సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి అని అన్నారు. కావున ప్రజాస్వామ్యవాదులు, బుద్ధి జీవులైన ఉపాధ్యాయ, అధ్యాపకులు అందరూ కూడా క్రమ సంఖ్య ఎనిమిది ఎదురుగా ఒకటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల తెలియజేశారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ మండల కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 21(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్ మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంకాల సిద్దు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ధీరావత్ బిచ్చ నాయక్ హాజరయ్యారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుజ్జుక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వడ్లకొండ చంద్రమౌళి, ఎర్ర పెంటమ్మ, ప్రధాన కార్యదర్శి భువనగిరి కవిత, కోశాధికారి బర్మా అనిత, కార్యవర్గ సభ్యులుగా బూడిద నాగమ్మ, పసునూటి సుజాత, తిరుమణి స్వామి, గోపి, జయమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు గుజ్జుక శ్రీనివాస్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని, ఫీల్డ్ అసిస్టెంట్ల అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్, దూశెట్టి బాలలక్ష్మి, ఎగిడి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.